

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

02 నవంబర్ 2026

పేజీలు : 8





కార్మికుల హక్కుల కోసం జైలుకెళ్లిన

త్యాగశీలి పీటీ స్వామి

- ఆయన సేవలు చరిత్రలో నిలిచేలా కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం..
- శాసనసభ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు..
- వృద్ధాశ్రమ అభివృద్ధికి టిఆర్ఎస్ అండగా ఉంటుంది..

గోదావరిఖని, జనంసాక్షి :
కార్మికుల హక్కుల కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ఉద్యమకారుడు పీటీ స్వామి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు కొనియాడారు. వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పీటీ స్వామి కృషి చేశారని హరీశ్‌రావు తెలిపారు. కార్మికుల హక్కులు, ఉద్యోగాలు, పూర్తి స్థాయి వేతనాల కోసం నిరంతరం పోరాడిన ఆయన.. బొగుబాయి కార్మికుల పక్షాన నిలబడి ఏడు రోజుల పాటు వరంగల్ సెంట్రల్ జైలులో రిమాండ్ అనుభవించారని గుర్తుచేశారు. కార్మికుల ప్రాణాలు, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం పోరాడి జైలుకు వెళ్లిన గొప్ప త్యాగశీలి పీటీ స్వామి అని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనులకు వ్యతిరేకంగా, అండర్ గ్రౌండ్ గనుల ఏర్పాటు, కార్మికులకు ఉద్యోగాల కల్పన కోసం చందూరు, మద్దూరు ప్రాంతాల్లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో తాము, కొప్పుల ఈశ్వర్‌తో పాటు పీటీ స్వామి పాల్గొని పోరాటం చేశామని తెలిపారు. ఆ ఉద్యమాల సందర్భంగా ఎన్నోసార్లు అరెస్ట య్యామని, జైల్లో కలిసి అన్నం తిన్నామని, టిఫిన్లు, ఉప్మా తిన్న సందర్భాలు ఉన్నాయని హరీశ్‌రావు తన జ్ఞాపకాలను పంచు కున్నారు. పీటీ స్వామి ఎప్పుడూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాకులాడలేదని, తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో తప్పకుండా సాధిస్తామనే ఆశావాదంతో ఉండేవారని అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర:
2001 నుంచి బీఆర్ఎస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన స్వామితో తనకున్న అనుబంధాన్ని, ఆయన చేసిన ఉద్యమ పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

కార్మికుల కోసం జైలు జీవితం:
ఉపాధ్యాయుడిగా వచ్చిన పరిమిత పింఛన్‌తోనే ఎలాంటి పక్షపాతం, బేధభావం లేకుండా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పీటీ స్వామి కృషి చేశారని హరీశ్‌రావు తెలిపారు. కార్మికుల హక్కులు, ఉద్యోగాలు, పూర్తి స్థాయి వేతనాల కోసం నిరంతరం పోరాడిన ఆయన.. బొగుబాయి కార్మికుల పక్షాన నిలబడి ఏడు రోజుల పాటు వరంగల్ సెంట్రల్ జైలులో రిమాండ్ అనుభవించారని గుర్తుచేశారు. కార్మికుల ప్రాణాలు, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం పోరాడి జైలుకు వెళ్లిన గొప్ప త్యాగశీలి పీటీ స్వామి అని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనులకు వ్యతిరేకంగా, అండర్ గ్రౌండ్ గనుల ఏర్పాటు, కార్మికులకు ఉద్యోగాల కల్పన

వార్తా లోపలి పేజీలో

స్వామి వారి పాద స్పర్శతో మంథని ప్రాంతం పావనమైంది

దత్త పీఠం స్థాపించి దత్తావతారంగా దర్శనమిస్తున్నారు

వేద పుత్రులకు నిలయం మంత్రపురి

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని, నవంబర్ 01, (జనంసాక్షి) :
శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి పాదస్పర్శతో ఈ ప్రాంతం పావనమైందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మైసూర్ లో దత్త పీఠం స్థాపించి దత్తావతారముగా వెలు గొందుతున్న స్వామివారి దివ్య ఆశీస్సులు మంథని ప్రాంత ప్రజలకు లభించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు దర్శన నివ్వాలని కోరగానే వచ్చిన స్వామివారికి ఈ సందర్భంగా శ్రీధర్ బాబు పాదాభివందనాలు తెలియజేశారు. నేను ఒకానొక సందర్భంలో మైసూర్ వెళ్లి స్వామి వారిని దర్శించుకోవడానికి మూడు నాలుగు రోజులు వేచి ఉండేవాడినని దర్శనం దొరికిన తర్వాత నా ఆనందానికి అవధులు లేకుండా ఉండేదన్నారు. లక్షలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారన్నారు. మా అమ్మగారు మా కుటుంబ సభ్యులము ప్రతి సంవత్సరం స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకుంటూ జన్మను సార్థకం చేసుకుంటున్నామని తెలిపారు. మంత్రపురి వేద పండితులకు నిలయమని వేలాది సంవత్సరాలుగా వారు చేస్తున్న పూజలు హోమాల వల్ల ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎండోమెంట్ శాఖ ఈ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా

వార్తా లోపలి పేజీలో



ఎడపల్లిలో ఘనంగా బోనాలు

ఎడపల్లి, నవంబర్ 1 (జనంసాక్షి) :
ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కులాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున బోనాలతో గ్రామంలోని వివిధ ఆలయాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని వివిధ ఆలయాలలో తమ తర్పలకు కేటాయించిన గ్రామ దేవతలకు బోనాలతో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద యోగేష్ దేశ్ ముఖ్, కరణం శంకర్ రావు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలా మల్కా రెడ్డి, గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్చార్ గంగాధర్, మల్లెపూల శ్రీనివాస్, కటకం పెద్ద సాయిలు, కల రాజేశ్వర్, కంజర్ రామకృష్ణ, కంజర్ వినాయక రాజు, పేట గంగాధర్, గుంజరీ రెడ్డి, హనుమంతు, నాయుడు పోతన్న, జనగం మోహన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించడమే లక్ష్యం: క్యాదాసి ప్రభాకర్

ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమం

కరీంనగర్ టౌన్, నవంబర్ 01, (జనంసాక్షి)



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా శాఖ నిర్ణయించింది. జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కొరివి వేణుగోపాల్, గజ్జల ఆనందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ కేవలం ఒక విగ్రహం కాదని, కోట్లాది అణగారిన ప్రజలకు ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం అందించిన గొప్ప సామాజిక విప్లవకారుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే పూలమాల కార్యక్రమంతో పాటు అంబేద్కర్ జీవిత చరిత్ర, రచనలు, రాజ్యాంగ విలువలు, ఆయన పోరాటాల గురించి యువతకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ, రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంచుకుని కుల వివక్షకు వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అంబేద్కర్ గారికి పూలమాల వేయడం మా బాధ్యత మాత్రమే కాదు.. ఆయన ఆశయాలను భావితరాలకు అందించడం మా లక్ష్యం. ప్రతి ఆదివారం పూలమాల కార్యక్రమం ద్వారా ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్తాం అని క్యాదాసి ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సద్గురు రవీందర్, నిరుకుల్లా అనిల్, తపట్ల అంజయ్య, పాటకుల బూమయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు పాటించని వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

కరీంనగర్ క్రైమ్, నవంబర్ 1 (జనంసాక్షి):
కరీంనగర్ లో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్ట వేసేందుకు ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ సమీపంలోని ఇన్ గేట్ వద్ద ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు నంబర్ ప్లేట్లు సక్రమంగా లేని వాటిని గుర్తించి, సంబంధిత వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నంబర్ ప్లేట్లను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్సై ప్రసాద్‌తో పాటు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం జైలుకెళ్లిన

త్యాగశీలి పీటీ స్వామి



పీటీ స్వామి.. నిజమైన నాయకుడిగా, కార్యకర్తగా తన సేవలను అందించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన కృషి, చెమట చుక్కలను రాష్ట్రం ఉన్నంతకాలం మరచిపోలేమన్నారు. కొప్పుల ఈశ్వర్‌ను మేడారం నియోజకవర్గంలో గులాబీ జెండాపై గెలిపించడంలోనూ పీటీ స్వామి కృషి ఎంతో ఉందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం ఈశ్వర్ రాజీనామా చేసి 2008, 2009లో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు ఆయనను గెలిపించారని, ఆ విజయాల వెనుక పీటీ స్వామి వంటి ఉద్యమకారుల కృషి ఉందని గుర్తుచేశారు. భారీ ప్రమాదాలు జరిగిన సమయంలో కేసీఆర్‌కు ఫోన్ చేయగానే ఆయన వెంటనే స్పందించి వరంగల్‌కు వచ్చి కార్మికులకు భరోసా కల్పించిన సందర్భాలను కూడా హరీశ్‌రావు ప్రస్తావించారు.

కుటుంబానికి పార్టీ అండ:

పీటీ స్వామి కుటుంబానికి, కుటుంబ సభ్యులందరికీ పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వృద్ధాశ్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పీటీ స్వామి వంటి ఉద్యమకారుల సేవలు, త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి ఆశయాలను కొనసాగించడమే వారికి అందించే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

టి జంక్షన్ వద్ద ఘన స్వాగతం:

పీటీ స్వామి సంస్మరణ సభలో పాల్గొనేందుకు గోదావరిఖనికి చేరుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని టి జంక్షన్ వద్ద ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వల్లా హరీశ్‌రెడ్డి, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు రామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

స్వామి వారి పాద స్పర్శతో మంథని ప్రాంతం పావనమైంది



కృషి చేస్తున్న విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం మంత్రపురి ప్రాంతానికి దర్పణం పడుతుందన్నారు. రాష్ట్రంలోని బాసర ధర్మపురి వేములవాడ కాలేశ్వరం భద్రాచలం ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. రాబోయే గోదావరి నది, ఆ తర్వాత వచ్చే కృష్ణానది పుష్కరాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ భక్తుల సౌకర్యార్థం వేలాదికోట్లతో అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి స్వాగతం పలకడానికి పోలీస్ కమిషనర్ తో పాటు అధికారులందరూ రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దుద్దిళ్ళ మారుతి, రామడుగు శ్రీరాములు, రామడుగు అంబదాసు, ఒజ్జల గణేష్, అచలాపురపు శ్రీనివాస్, మారుపాక ప్రశాంత్, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర రెవెన్యూ అండ్ ఎండోమెంట్ కమిషనర్ శైలజ రామయ్యార్, డైరెక్టర్ హనుమంతరావు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, చిలప్పగారి లక్ష్మీరాజం, యాదాద్రి ఆలయ కమిటీ సభ్యురాలు విజయ రాజం, స్వర్గీయ శ్రీపాదరావు సతీమణి దుద్దిళ్ళ జయమ్మ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, రాష్ట్ర విద్యుత్ బోర్డ్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి సురేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆదివారహస్వామి టెంపుల్ చెర్మన్ ముస్త్యాల దామోదర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, పనకంటి రోహిణి చంద్రశేఖర్, జనగామ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాదాత పరాంకుశం రవీందర్ కుటుంబానికి

మిలీనియం అసోసియేషన్ చేయూత

- రూ.10వేల ఆర్థిక సహాయం..
- గురువు జ్ఞాపకార్థం కన్నీటి పరామర్శ..
- రేకొండ గ్రామ సర్పంచ్,అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నిధుల అందజేత



చిగురుమామిడి నవంబర్ 01 (జనంసాక్షి):

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో గతంలో శారదా నికేతన్ ఉన్నత పాఠశాలను స్థాపించి,సుదీర్ఘకాలం పాటు కరస్పాండెంట్‌గా సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన విద్యాదాత, అందరిచే చిన్న సార్ అని ఆప్యాయంగా పిలవబడే పరాంకుశం రవీందర్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మరణం స్థానికంగా తీరని లోటును మిగిల్చింది.ఆయన అందించిన విద్యా సేవలను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయునిపై ఉన్న అపారమైన అభిమానంతో ఆదివారం 'మిలీనియం అసోసియేషన్' సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, అసోసియేషన్ తరఫున రూ. 10,000/-(పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ పరామర్శ సహాయ కార్యక్రమాల్లో రేకొండ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,మిలీనియం అసోసియేషన్ అధ్యక్షులు పరుపాటి మహిపాల్ రెడ్డి,జనరల్ సెక్రటరీ గందె చిరంజీవి,కోశాధికారి లంకసిరి శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ చిప్ప తిరుపతి,అసోసియేషన్ సభ్యులు బండారి రవికుమార్,నూకల వెంకటేశ్వర్లు,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అర్చకులు పరాంకుశం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం అందించిన చిట్నేని వెంకటేశ్వరరావు

ముస్తాబాద్ నవంబర్ 01(జనంసాక్షి)

ముస్తాబాద్ మండలం మొల్ల్లయిపల్లి గ్రామానికి చెందిన పల్లె పాలవ్వ వృద్ధ దంపతులకు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు మానవత దృక్పథంతో స్పందించి వృద్ధులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం మరియు నిత్యవసర సరుకులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పాలకవర్గం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వృద్ధ దంపతులు చిట్నేని మాధవి వెంకటేశ్వర దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ పల్లె ఆనంద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి కొల్లూరు శంకరయ్య సడిమెల మల్లేశం పల్లె వెంకటి పల్లె లక్ష్మి పల్లె రాజు పల్లె విష్ణు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 3న భారీ ర్యాలీ

గన్నేరువరం బ్రిడ్జి సాధన సమితి పిలుపు

గన్నేరువరం, నవంబర్ 1 (జనంసాక్షి):

ఆది అనుమాండ్ల నుండి ఎలగందుల వరకు బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఈనెల 3వ తేదీన భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు గన్నేరువరం బ్రిడ్జి సాధన సమితి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుండి ఆది అనుమాండ్ల వరకు ప్రారంభమయ్యే ఈ ర్యాలీకి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వంతెన నిర్మాణం కొరకు రూ.77 కోట్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు శంకుస్థాపన చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. రోజువారీ ప్రయాణికులు, వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కనువిప్పు కలిగేలా నిర్వహించే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

ముస్తఫా నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శివంది దేవేందర్

నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



గంభీరావుపేట, నవంబర్ 1 జనం సాక్షి

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా శివంది దేవేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, చీటి ఉమేష్ రావు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మంత్రులు ఆది శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని దేవేందర్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా కాసా శ్రీనివాస్



గంభీరావుపేట, నవంబర్ 1, జనంసాక్షి:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాసా శ్రీనివాస్ ఆత్మ కమిటీ గంభీరావుపేట మండల డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో ఆత్మ కమిటీ ద్వారా కృషి చేసేందుకు అవకాశం లభించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



ఆదివారహ క్షేత్రంలో లడ్డు ప్రసాదం కౌంటర్ ప్రారంభం

కమాన్ పూర్, నవంబర్ 01, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివారం స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం లడ్డు ప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన పాండ్రాల రాజు ఈ లడ్డు కౌంటర్ ఏర్పాటుకు రూ. 1,11,116 రూపాయలు విరాళంగా అందజేశారు. కాగా ఆదివారం దాత పాండ్రాల రాజు చేతుల మీదుగా ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు పిల్లి రాజు బుస శ్రీనివాస్, అనవేన శ్యామల సది, మల్యాల మల్లేష్, కొంతం శ్రీనివాస్ సమక్షంలో రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. భక్తులకు ప్రసాదం టిక్కెట్లను అందజేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. లడ్డు ప్రసాదం కౌంటర్ ఏర్పాటు కోసం విరాళం అందజేసిన పాండ్రాల రాజు ను చైర్మన్ తో పాటు ఆలయ కమిటీ డైరెక్టర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు.

పిటి స్వామి మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మంథని, నవంబర్ 01,(జనంసాక్షి):

పిటి స్వామి మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణంలో టిజిబికేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిటి స్వామి ఇటీవల మరణించగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళులు అర్పించారు. అనంతరం ఆర్కే గార్డెన్స్‌లో నిర్వహించిన పిటి స్వామి సంస్మరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ బాలికలకు ద్వితీయ స్థానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 జనం సాక్షి: 70వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 బాలుర, బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించారు. ఈ పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు నిజామాబాద్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అలివేణి మంగ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన నిజామాబాద్ జిల్లా బాలికల జట్టును ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అలివేణి మంగ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ జట్టు నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు జాతీయస్థాయిలో పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి తో కమ్యూనిటీ హాల్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం



కథలాపూర్ నవంబర్ 1 (జనంసాక్షి)

కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామం లోని అంబేద్కర్ యువజన మాల సంఘం, భవనం నిర్మాణం నిమ్మిత్తము ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు సంఘ పెద్ద మనుషులు, సభ్యుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం మహేందర్ సింగిల్ విండో చైర్మన్ గడ్డం స్వామి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కూన అశోక్, స్థానిక కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్, సీనియర్ పాత్రికేయుడు బుర్రి గణేష్, ఐదో వార్డు సభ్యురాలు అంబటి సంగీత, ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు, పూజా కార్యక్రమంలో పుణ్య దంపతులుగా మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తాను శాసన సభ్యులుగా ఎన్నికైన తొలి నాళ్లలో మాకు కమ్యూనిటీ హాల్ అవసరమై ఉన్నదని తెలపగానే వెంటనే స్పందించిన ఆయన ఇట్టి భవన నిర్మాణానికి గాను ఎస్‌డిఎఫ్ నిధులనుండి మూడు లక్షల రూపాయల ప్రొజెటింగ్ ను అందించడం జరిగిందని అట్టి భవన నిర్మాణానికి ఆ యొక్క నిధులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారని ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినందుకు గాను గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున అలాగే అంబేద్కర్ యువజన మాల సంఘం వారి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన మాల సంఘం అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ , పులి మారుతి మరియు మాల సంఘ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ రచయితల సంఘం ప్రజాపక్షం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్1 జనంసాక్షి:

కవులు, రచయితలు అధికార పక్షం, ప్రతిపక్షం కాదని ప్రజల పక్షంగా నిలుస్తారని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనపురం దేవేందర్ అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన తెలంగాణ రచయితల సంఘం పన్నెండేండ్ల సభలో ఆయన మాట్లాడారు. సాహిత్యవేత్తలది నదీ సంస్కృతి అని నది పారినంతవరకు సస్యశ్యామలం చేస్తే, కవి బతికినంత వరకు సమాజాన్ని చైతన్యవంతం చేస్తారని ఆయన అన్నారు. తెలంగాణ రచయితల సంఘం ప్రయాణం అదే తొవ్వలో పన్నెండేండ్లుగా సాగుతుందని ఆయన వివరించారు. తెలుసు రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు డాక్టర్ కె. శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిధారెడ్డి, శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, జర్నలిస్ట్ సంఘం నాయకులు విరాహత్ అలీ, నేటి నిజం సంపాదకులు బైస్ దేవిదాస్, తెరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి.శంకర్, డాక్టర్ పొన్నాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మంథనిలో ఆధ్యాత్మిక శోభ



- విచ్చేసిన స్వామిజీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి
- ఘన స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు
- దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- అనంతరం శివకిరణ్ గార్డెన్ లో భక్తులకు దివ్య దర్శనం, భక్తి ప్రవచనాలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

మంథని, నవంబర్ 01, (జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు అవధూత దత్త పీఠాధిపతి, పరమ పూజ్యులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారు ఆదివారం మంథని లో పర్యటించారు. మంత్రి శ్రీధర్ బాబు, వారు సోదరుడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు, మంథని మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ తదితరులు స్వామిజీకి ఘన స్వాగతం పలికారు. ముందుగా మంథని పట్టణంలోని దత్తాత్రేయ స్వామిని స్వామిజీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంథనిలోని శివకిరణ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామిజీ భక్తులకు దివ్య దర్శనం అందించి, భక్తి ప్రవచనాలు వినిపించారు. మంథని నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి భక్తి ప్రవచనాలు విని మంత్రముగ్ధులయ్యారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గణపతి సచ్చిదానంద స్వామి వారి రాక మంథని ప్రాంత ప్రజలకు, భక్తులకు ఎంతో పవిత్రమైన, సంతోషకరమైన సందర్భమని అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, రామగుండం సీపి తోపాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు స్వామిజీ వెంట ఉన్నారు. మొత్తంగా గణపతి సచ్చిదానంద స్వామిజీ మంథని పర్యటనతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.



రికార్డు స్థాయిలో శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్‌కు 15,615 మంది విద్యార్థుల హాజరు

విద్యార్థుల ఉత్సాహానికి అభినందనలు తెలిపిన శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 01 (జనంసాక్షి) :

ఉత్తర తెలంగాణలో విద్యారంగంలో విశేష గుర్తింపు పొందిన శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ విద్యాసంస్థల ఐఐటీ?నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో నవంబర్ 1వ తేదీన నిర్వహించిన శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్?2026కు రికార్డు స్థాయిలో 15,615 మంది విద్యార్థులు హాజరయ్యారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన తొమ్మిది కళాశాలల్లో ఈ పరీక్షను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఊహించని రీతిలో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరుకావడం పట్ల శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్‌పై చూపిన ఆసక్తి, ఉత్సాహం ఎంతో సంతోషాన్ని కలిగించాయని పేర్కొన్నారు. విద్యార్థులను ఈ పరీక్షకు హాజరయ్యేలా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాలల కరస్పాండెంట్లకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా నాణ్యమైన విద్యకు దూరమవుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉన్నత ఆశయంతో ఈ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన విద్యార్థులకు 100 శాతం ఉచిత విద్యతో పాటు ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐఐటీ? జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్‌సెట్ వంటి పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ, కార్పొరేట్ స్థాయి ఇంటర్మీడియట్ విద్యను అందించడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, 2వ స్థానం నుంచి 10వ స్థానం వరకు సాధించిన విద్యార్థులకు ట్యాబ్‌లను అందించనున్నారు. అలాగే పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ కూపన్లు అందజేసి నిర్వహించిన లక్కీ డ్రాలో ఎంపికైన విజేతలకు ప్రోత్సాహక బహుమతులుగా స్మార్ట్ టీవీ, సైకిల్, సెల్‌ఫోన్‌లను అందజేశారు.

లక్కీ డ్రా విజేతలు:

మొదటి బహుమతి ఏ. రేవంత్ – జెడ్పీహెచ్ఎస్, తిమ్మాపూర్, రెండవ బహుమతి చెన్నోజు సమన్వీ కేరళ హైస్కూల్, ధర్మపురి, మూడవ బహుమతి గోకర్ల తన్వీజ – జెడ్పీహెచ్ఎస్, మంచిర్యాల, ప్రత్యేక బహుమతి బి. మణిదీప్ – జెడ్పీహెచ్ఎస్, గుర్రాలగొంది.విజేతలకు ముద్దసాని రమేష్ రెడ్డి స్వయంగా బహుమతులను అందజేసి అభినందించారు.స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను మూడు నుంచి నాలుగు రోజుల్లో ప్రకటించి విద్యార్థులకు తెలియజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల సెక్రెటరీ సాయి చైతన్య రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్స్, ఏజిఎం శ్రీనివాస్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ - ఓట్ బచావో, దేశ్ బచావో

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 జనంసాక్షి:

దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో, రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన "ఓట్ బచావో ? దేశ్ బచావో" కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యువ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ ఉదయ్ భాను చిబ్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి , రాష్ట్ర కో-ఇన్‌చార్జ్ ఖాలిద్ , రోహ్ని జైశ్వాల్ , భవ్యతో పాటు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి , నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంపల్లి మహేందర్ మాట్లాడుతూ:"భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ప్రజల ఓటు



హక్కును అన్యాయంగా తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఇలాంటి ప్రజావ్యతిరేక చర్యలను ప్రశ్నించేందుకు దేశ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.

ఖిల్లా రామమందిరంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 జనం సాక్షి:

నగరంలోని ఖిల్లా ప్రాంతంలో వెలసిన శ్రీ రఘునాథ ఆలయం (ఖిల్లా రామమందిరం) లో ఆదివారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్న సుముహూర్తంలో శ్రీ కందాలై నరసింహమూర్తి (నాని స్వామి) ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ వేడుకలు భక్తులను అలరించాయి.ఈ కల్యాణ మహోత్సవానికి పెండ్యాల శ్రీనివాస్ గుప్తా (వాసు), శివకుమారి దంపతులు కల్యాణ దాతలుగా వ్యవహరించారు. శ్రీనివాస్ గుప్తా 60వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన షష్టిపూర్తి వేడుకల్లో భాగంగా ఈ కల్యాణాన్ని జరిపించారు. తొలుత విశ్వక్సేన ఆరాధన నిర్వహించి, అనంతరం సీతారామచంద్ర స్వామివారి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ ఘట్టాలు, మంగళవాయిద్యాలు కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ



కమిటీ మాజీ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా మాట్లాడుతూ ఆలయాభివృద్ధి కి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖిల్లా రామమందిరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కల్యాణ దాతలు పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, శివకుమారి దంపతులను సూర్యనారాయణ గుప్తా దంపతులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాను పెండ్యాల శ్రీనివాస్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మహా నైవేద్యం సమర్పించిన అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఖిల్లా రామమందిరంలో తరచూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సందీప్ తివారి, కార్పొరేటర్ శ్రావణ్ ఆలయ కమిటీ ట్రస్టు సభ్యులు , చల్ల గంగాధర్, పడిగెల నాగనాథ్, మంచాల జ్ఞానేందర్, కల్యాణ దాతల కుటుంబ సభ్యులు, ఆలయ భక్త బృందం, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్, ఉపాధి హామీపై గ్రామసభ

అధికారుల గైర్హాజరుపై గ్రామస్తుల ఆగ్రహం..



పెద్ద కొడప్గల్ నవంబర్ 01 (జనంసాక్షి):

మండలంలోని కాటేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్ అధ్యక్షతన ఆదివారం "ఉపాధి హామీ పథకం, పింఛన్" పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్పి రాజు మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం, పింఛన్ లపై సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ 6 పనులకు సంబంధించిన 3712 పని దినాలు జరిగినట్లు, 7,66,927 రూపాయలు కూలీల ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. 6 పని ప్రదేశాలలో బోర్డులు ఏర్పాటు చేయలేదని సభ వేదికగా తెలిపారు. పని జరిగిన దానికంటే ఎంబి తక్కువ



రికార్డు చేయడం జరుగుతుందని డి.ఆర్.పి. తెలిపారు. భార్యాభర్తలకు ఒకే ఉపాధి హామీ బుక్కు ఉండాలి కానీ భార్యకు వేరు, భర్తకు వేరు ఉపాధి హామీ బుక్కులు ఉన్నట్లు తనిఖీలలో తేలినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనిచేయకుండా కొందరు కేవలం హాజరు కోసమే వచ్చి హాజరు వేసుకొని వెళ్తున్నారని, అలాంటి వారికి డబ్బులు చెల్లించవద్దని కూలీలు పేర్కొన్నారు. పింఛన్ గురించి చర్చించగా గ్రామంలో 313 మందికి పింఛన్ వస్తున్నట్లు తెలిపారు. పింఛన్ కి సంబంధించిన పదిరకాల రిజిస్టర్లు నమోదు చేయాలి కానీ సోషల్ ఆడిట్ లో చూపించలేదని తెలిపారు. గ్రామ సభకు టిఏ, ఏపీవో, మండల అధికారులు రాకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి సభా వేదికగా ఏపీవోకి చరవాణి ద్వారా గ్రామ సభకు రాలేదని సంప్రదించగా నేడు ఆదివారం అని ఏపీవో సమాధానం తెలిపారు. ఆదివారం అయితే గ్రామసభ ఎందుకు నిర్వహించారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామ సభ ఉందని ముందుగా అధికారులకు తెలియదా.. అధికారులు వచ్చినప్పుడే గ్రామ సభ నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్, ఉప సర్పంచ్ బాలప్రసాద్, ఎస్ఆర్పి చిరంజీవి, డిఆర్పి రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

భీంగల్ మండలం ను కరువు మండలంగా ప్రకటించాలి

దొనకంటి నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భీంగల్

భీంగల్ జనం సాక్షి నవంబర్ 1

నిజామాబాద్ జిల్లాలోని అతి వెనకబడిన ప్రాంతంగా భీంగల్ మండలాన్ని చెప్పుకోవచ్చు ఈ ప్రాంతంలో వందకు వందశాతం వరి పండించే ప్రాంతం. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కరెంటు సరిగా రాక ఎలీ నీనో ప్రభావంతో బోరుబావులేండిపోయి వరి పంటలు దెబ్బతిన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కనీసం కరువు మండలం గా ప్రకటిస్తాదేమో అని రైతులు ఎదురు చూశారు. కానీ ఇప్పటివరకు ప్రకటించిన మండలాల్లో భీంగల్ లేదు. వెంటనే భీంగల్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి భీంగల్ మండలాన్ని సస్య శ్యామలం చేయడానికి వేముగంటి ప్రాజెక్టు లిఫ్ట, కాలేశ్వరం రివర్స్ పంపింగ్ ద్వారా బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని లిఫ్టులను మరియు పెద్దవాగు, కప్పల వాగు నింపి రైతులను ఆదుకున్న సంగతి ప్రజలందరికీ తెలుసు మరి ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావడం లేదు.ఈ ప్రాంతం నుండే పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు. కార్పొరేషన్ చైర్మన్లుగా బడా నాయకులుగా ఈరవత్రి అనిల్,మానాల మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి ఉన్నారు.భీంగల్ మండల పరిస్థితులు వీరికి కనబడుటలేదు.ఎందుకు మీరు భీంగల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం లేదు. వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ఇంచార్జిగా ఉన్నటువంటి సునీల్ రెడ్డి భీంగల్ మండలానికి అన్యాయం చేస్తున్నారు.భీంగల్ మండలంలో తనకు ఓట్లు ఎక్కువ రాలేదని ఈ మండలాన్ని చిన్నచూపు చూస్తున్నట్లుగా తెలుస్తుంది.రానున్న



రోజుల్లో ఇంకా కఠినమైన పరిస్థితులు ఎదురవడం ఖాయం ఎందుకంటే రైస్ మిల్లర్లు ధాన్యాన్ని కొని బ్లాక్ చేస్తున్నారు. ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకొని అదుపు చేయాల్సి ఉన్నది. రానున్నది వేసవికాలం గతంలోనే తెలంగాణ రాష్ట్రం 46 డిగ్రీల వేసవి ఎండ తీవ్రత చెవి చూసింది ఎల్ నినో వల్ల మరో రెండు మూడు డిగ్రీలు పెరిగితే ప్రజలు తట్టుకోవడం కష్టం కాంగ్రెస్ పాలకులు కచ్చితంగా సాగునీటి, తాగునీటి శాశ్వత ప్రణాళికాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.గతంలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నముకైన వ్యవసాయ రంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్నది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ, కాలేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, 24 గంటల పాటు ఉచిత నాణ్యమైన విద్యుత్తు, సకాలంలో రైతుబంధు, రైతు బీమా, పెట్టుబడి సాయం అందించడంతో కరోనా విపత్తు సమయంలోనూ కొత్త రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటలు పండాయి. ఇప్పుడు అందుకు భిన్నంగా కాంగ్రెస్ హయాంలో రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.ఈ సందర్భంగా భీంగల్ మండలాన్ని వెంటనే కరువు మండలం గా ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ఈ ప్రాంతం నుండి ఉన్న కాంగ్రెస్ నాయకులందరూ మహేష్ కుమార్ గౌడ్, మానాల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి, సునీల్ రెడ్డి రాజీనామా చేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కరువు మండలంగా ప్రకటింపజేయాలని కోరుతున్నాం. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో రాజునాయక్,ఇక్రమ్, సిద్ధపల్లి రాములు,జీసన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వర్‌రావుకు న్యాయవాద పరిషత్ నేతల శుభాకాంక్షలు

నిజామాబాద్ జిల్లా కోర్టు సమస్యలను పరిష్కరించాలని వినతి

నిజామాబాదు జిల్లా ప్రతినిధి నవంబర్ 1 జనంసాక్షి:

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు నిజామాబాద్ జిల్లా పరిపాలనా న్యాయమూర్తిగా నియమితులైన సందర్భంగా న్యాయవాద పరిషత్ ప్రతినిధులు ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, జస్టిస్ రాజేశ్వర్‌రావు నిజామాబాద్ జిల్లాలో పర్యటించి, జిల్లా కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్‌తో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠరావు, న్యాయవాదులు రాజ్‌కుమార్ సుబేదార్, జగదీశ్వర్‌రావు, జి.వి. కృపాకర్‌రెడ్డి, ఎం. గోవర్ధన్, ఆకుల రమేష్, విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కి పత్ని వియోగం పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

మోర్తాడు జనం సాక్షి నవంబర్ 1:

నిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ సతీమణి అనారోగ్య కారణాలతో రెండురోజుల క్రితం కాలం చేయడంతో ఆదివారం వారి స్వగ్రామం మోర్తాడ్ మండలం శెట్పల్లి గ్రామంలో వారిని పరామర్శించి తన సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతి ని తెలియజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..

సీతమ్మ లొద్ది ట్రెక్కింగ్ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు

❑ ప్రకృతి ప్రేమ, చరిత్రపై అవగాహన, సభ్యుల ఐక్యతే లక్ష్యంగా సాగింది

❑ క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్

మంథని, నవంబర్ 01, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పర్యవేక్షణలో సబ్బితం గ్రామ పంచాయతీ పరిధిలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన సీతమ్మ లొద్ది వద్ద యువశక్తి పెద్దపల్లి లెంకల మహిపాల్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేషన్, మార్కెటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రెక్కింగ్ ముఖ్య అధితులు జెండా ఊపి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది పాల్గొని ప్రకృతి అందాల నడుమ కొండలు, గుహలు, అటవీ ప్రాంతాలను సందర్శిస్తూ ట్రెక్కింగ్‌ను ఆసందంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సీతమ్మ లొద్ది ప్రకృతి సౌందర్యంతో పాటు దాని అపారమైన చారిత్రక, పురావస్తు విశిష్టతను రాక్ ఆర్ట్ స్పెషలిస్ట్ డా.బి. ఎమ్ రెడ్డి , ఫోటో జర్నలిస్ట్ రవీందర్ రెడ్డి, డిస్కవరీ మాన్ రత్నాకర్ రెడ్డి గారు వివరించడం వల్ల తెలుసుకునే అవకాశం లభించింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు లయన్ డా. శరణ్య మారుతి యాదవ్ మాట్లాడుతూ.. సీతమ్మ లొద్ది తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన అద్భుతమైన వారసత్వ సంపద. సుమారు 1,000 అడుగుల పొడవు, 50 అడుగుల ఎత్తు కలిగిన ఈ భారీ రాతి గుహలో వేల సంవత్సరాల నాటి మానవ నాగరికత ఆనవాళ్లు,



పురాతన రాతి చిత్రాలు, జంతువుల చిత్రాలు, అరచేతి ముద్రలు దర్శనమిస్తాయి. మధ్య శిలాయుగం నాటి చిత్రాలతో పాటు శాతవాహనుల కాలానికి చెందిన బ్రాహ్మీ లిపి శాసనాలు ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా శాతవాహన రాజకుమారుడు కుమార హకుసిరి పేరు ఉన్న శాసనం ఈ ప్రాంతానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.మన పెద్దపల్లి జిల్లాలో ఇంతటి అపురూపమైన చారిత్రక, ప్రకృతి సంపద ఉండటం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతలో చరిత్ర, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతటి అద్భుతమైన ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక, పర్యావరణ, చారిత్రక అవగాహన కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్‌పర్సన్ మేకల మారుతి యాదవ్, క్లబ్ చైర్మన్ మర్రి శరణ్య, ఐతం అజయ్, అఖిల, అత్తే మల్లికార్జున్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ కన్నుమూత

మంథని లో విషాద ఛాయలు

మంథని, నవంబర్ 01, (జనంసాక్షి):



పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంత సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో మంథని జర్నలిస్ట్ వర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా జర్నలిస్టుగా వివిధ దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చొరవ చూపారు. పేద ప్రజల గొంతుకగా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను తెలియజేయడంలో ఆయన ముందుండేవారు. సామాజిక స్పృహ, నిజాయితీ, నిర్భయ జర్నలిజం ఆయన ప్రత్యేకత. మంథనిలో జరిగిన అనేక ఉద్యమాల్లో, ప్రజా సమస్యల పోరాటాల్లో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. మంథని నియోజకవర్గంలోని జర్నలిస్టులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఓగులపూర్, గొల్లపల్లిలో మండల యాదవ సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

ఇల్లంతకుంట నవంబర్ 1(జనంసాక్షి)

ఇల్లంతకుంట మండల నూతన యాదవ సంఘం కార్యవర్గానికి ఓగులపూర్, గొల్లపల్లి గ్రామాల యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం నూతన అధ్యక్షుడు ఒరుపుల రాములు యాదవ్, ఉపాధ్యక్షుడు గంట రంజాన్ యాదవ్‌తో పాటు గౌరవ అధ్యక్షుడు మల్లేశం, కోశాధికారి రాజశేఖర్, కార్యదర్శి రాజయ్య, కార్యవర్గ సభ్యుడు మేడకొక్కుల దేవరాజులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన కార్యవర్గం యాదవ సంఘం అభివృద్ధికి, ఐక్యతకు కృషి చేయాలని ఆకాంక్షించారు. సంఘం సభ్యులందరినీ కలుపుకొని సామాజిక సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో ఓగులపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు నూకల పరశురాములు, గొల్లపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు దాసరి ఎల్లయ్య, జక్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మేడకొక్కుల కనుకయ్య, కార్యదర్శి ఆత్మకూరి దేవయ్య, కోశాధికారి నూకల శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు నూనె అయిలయ్య, మాజీ సర్పంచ్ ఎరవెల్లి మల్లయ్య, పిల్లి కనకయ్య, రాధరపు పరశురాములు, గొల్లపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఒరుపుల పరశురాములు, కుదుదల రాజు, ఉపసర్పంచ్ ఒరుపుల లక్ష్మణ్, సొసైటీ అధ్యక్షులు, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు, సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు..

గోదావరిఖని, జనంసాక్షి :

భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగ్రామమైన ధన్వాడకు ఆదివారం అవధూత దత్త పీఠాధిపతి, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ విచ్చేశారు.ఈ సందర్భంగా ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం ప్రత్యేకంగా నిర్వహించిన మహాపూర్ణాహుతి కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులతో కలిసి గణపతి సచ్చిదానంద స్వామిజీని దర్శించుకుని ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా స్వామిజీ ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడిగా దేశరాజు తిరుపతి

హోరాహోరీగా సాగిన ఎన్నికలు..

67 ఓట్ల మెజార్టీతో విజయం

ఇల్లంతకుంట నవంబర్ 01(జనంసాక్షి)

ఇల్లంతకుంట మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్ష పదవికి నిర్వహించిన ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ ఎన్నికల్లో దేశరాజు తిరుపతి 218 ఓట్లు సాధించి అధ్యక్షుడిగా విజయం సాధించగా, ప్రత్యర్థి తిప్పారపు సంతోష్‌కు 151 ఓట్లు వచ్చాయి. మొత్తం 373 ఓట్లు పోలవగా, 2 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. తిరుపతి 67 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు తుంకుంట మోహన్ రెడ్డి, కోయ్యడ రాజయ్య వ్యవహరించారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ సిబ్బంది సహకరించారు. అదనపు ఎస్పై లక్ష్మణ్, రమణ రెడ్డి బందోబస్తు విధులు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దేశరాజు తిరుపతికి సంఘం సభ్యులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

మండల రెడ్డి సంఘం నూతన ప్రతినిధులకు ఘన సత్కారం

బోయిన్ పల్లి నవంబర్ 01 (జనంసాక్షి)

బోయినపల్లి మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైన దుండ్రపల్లి గ్రామానికి చెందిన ప్రతినిధులను గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల ఉపాధ్యక్షుడిగా ముచ్చ శేఖర్ రెడ్డి, కార్యదర్శిగా గోలి శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గోగురి అనంతరెడ్డి, గోలి సందీప్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఈ సత్కార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు గోగురి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గంగారెడ్డి, మధుకర్ రెడ్డి, పి.వెంకటరాజిరెడ్డి, ముచ్చ హనుమంత రెడ్డి, ముని రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరహరి, అనిల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





నూతనంగా ఏర్పడిన పి ఆర్ జి టి ఏ రాజన్న సిరిసిల్ల బాడీ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా విద్యాధికారి

ముస్తాబాద్ నవంబర్ 01 (జనంసాక్షి)

నూతనంగా ఏర్పడిన వి ఆర్ జి టి ఏ రాజన్న సిరిసిల్ల జిల్లా బాడీ జిల్లా విద్యాధికారి ని మర్యాద పూర్వకం గా కలిసింది, ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో స్టేట్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బాడీ ఎలక్షన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా బాడీ ప్రెసిడెంట్ గా శంకర్ బాబు, జనరల్ సెక్రటరీ మనోహర్, వైస్ ప్రెసిడెంట్ కవిత, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ లు తిరుముల, రమేష్, సెక్రటరీ గా ఎల్లేష్ గౌడ్ లు ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు, వీరికి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకుల లోని ఉద్యోగుల సమస్యల ని ప్రభుత్వం కి సానుకూలంగా తెలియపరుస్తాను అని వి ఆర్ జి టి ఏ జిల్లా బాడీ కి తెలియభరించారు.

పేద కుటుంబాలకు పండ్ల బండ్ల పంపిణీ

సిరిసిల్ల టౌన్ నవంబర్ 1 (జనం సాక్షి)

సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో పండ్ల బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడెవు రవీందర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించడం అభినందనీయ మన్నారు. చేనేత రంగంతో పాటు అన్ని వృత్తులను గౌరవించాలని సూచించారు. జీవనోపాధి కోసం ఏ వృత్తినైనా చేపట్టేందుకు పద్మశాలీలు ముందుండాలని కోరారు. అన్ని కులవృత్తుల్లోకి యువత రావాలని ఆకాంక్షించారు. కేవలం చేనేత రంగానికే పరిమితం కాకుండా ఇతర వృత్తుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. యువకులు అన్ని రంగాల్లో ముందుండి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కటకం సత్తయ్య, గుంటుకు పురుషోత్తం, మెరుగు సత్యనారాయణ, నాగుల శ్రీనివాస్, కృష్ణ, బద్దెపురి దేవేందర్, శ్రీపతి సత్యనారాయణ, సిరిమల్లె శ్రీహరి, బూర శ్రీనివాస్, గాజుల వేణు తదితరులు పాల్గొన్నారు



యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం

ఇల్లంతకుంట, నవంబర్ 1 (జనంసాక్షి):



ఇల్లంతకుంట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌గా నియమితులైన అంతగిరి సాహిత్య వినయ్ కుమార్‌ను ఆదివారం మండల కేంద్రంలోని యువజన సంఘాల భవనంలో యువజన సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కునబోయిన బాలరాజు, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, వార్డు సభ్యులు రాకం సుమన్, చేరాల వంశీ, అంతటి శ్రీకాంత్, దయ్యాల మహేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శివరాం, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం..

గోదావరిఖని, జనంసాక్షి :



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం అయ్యాయని అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ జి.సుబ్బారావు తెలిపారు. డిగ్రీ ప్రథమ, సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడవ సెమిస్టర్, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఫోర్త్ సెమిస్టర్ (కౌన్సిలింగ్ తరగతులు) నిర్వహిస్తున్నామని సుబ్బారావు పేర్కొన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు తరగతులు నిర్వహించనున్నమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో తరగతులకు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ జి.సుబ్బారావు తెలిపారు.



క్రీడలతో స్నేహభావం పెంపు

కమ్మర్పల్లి నవంబర్ 01(జనంసాక్షి)

కమ్మర్పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీపాద రాజేంద్ర చారి స్మారక తెలంగాణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆదివారం రోజున ప్రారంభమైంది.కమ్మర్పల్లి కే బీ ఏ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమనికి ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్ర చారి మరణం కేబీఏకు మరియు వారి కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారుల మధ్యన పరస్పర స్నేహపూరిత వాతావరణం కలుగుతుందని యువత క్రీడల్లో పాల్గొని గ్రామానికి రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలని ఆటల వల్ల ఆరోగ్య మనసు ఉల్లాసాన్ని నింపుతుందని అన్నారు.అలాగే కేబీఏ వారు మునుముందు ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించి సామాజిక సేవలు మీ వంతు పాత్రను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్,రిటైర్డ్ ఎంఈఓ దేవేందర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగుంట దేవేందర్ బిజెపి పార్టీ అధ్యక్షులు బద్దం రమేష్, సుంకేట బుచ్చన్న క్లబ్ సలహాదారులు ఎండి హైమద్ పెంట కిషన్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు తెడ్దరమేష్ కొత్తూరు సర్పంచ్ గంగారెడ్డి,గోపి లింగారెడ్డి, శ్రీపాద రాహుల్,చిలివేరి పవన్ కుమార్,జోగ గంగాధర్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోటీ పరీక్షల పట్ల ఆసక్తిని పెంచుకోవాలీ

సిరికొండ, నవంబర్ 01(జనంసాక్షి):

విద్యార్థి దశ నుంచి పోటీ పరీక్షల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని నిజామాబాద్ సబ్ డివిజన్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు అమరగని మోహన్ అన్నారు.కేంద్ర తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీన్ దయాళ్ స్పార్ష్ యోజనరాష్ట్రస్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షను ఆదివారం సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్‌పై పట్టు సాధించడం ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, భవిష్యత్తులో లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.తపాలా శాఖ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దీన్ దయాళ్ స్పార్ష్ యోజన ద్వారా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న, పోస్టల్ ఫిలాటెలీ ఖాతా కలిగిన విద్యార్థులకు ఏటా ప్రతిభా పరీక్షలు నిర్వహించి, అర్హత సాధించిన విజేతలకు ఉపకార వేతనాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల్లో తపాలా శాఖపై అవగాహన పెంపొందించడంతో పాటు, తపాలా బిళ్లల సేకరణ (ఫిలాటెలీ) పట్ల ఆసక్తిని పెంచడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యా, విజ్ఞాన రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తపాలా శాఖ తరఫున పరీక్షా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, సంబంధిత తపాలా శాఖ అధికారులు ప్రవీణ్, నవీన్, ప్రదీప్, సాయన్న, ఆశిష్, స్నేహిత్, లింగం పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బంది చొరవతో ఇంట్లోనే సుఖప్రసవం తల్లీబిడ్డ క్షేమం

కమ్మర్‌పల్లి నవంబర్ 01(జనంసాక్షి)



మండల కేంద్రానికి చెందిన షేక్ హసీనాకు మొదటి కాన్పు పురిటినొప్పులు ఇంటివద్దనే ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కమ్మర్‌పల్లి 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు.అప్పటికే గర్భిణికి పురిటినొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని అంచనా వేసిన 108 సిబ్బంది సుంకరి విజయ్ కుమార్, పైలట్ రాజశేఖర్‌లు వైద్యులు డాక్టర్ రాజశేఖర్ సూచనలు,సలహాల మేరకు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇంటివద్దనే సురక్షితంగా సాధారణ ప్రసవం నిర్వహించారు. ఈ క్రమంలో హసీనా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.అనంతరం తల్లీబిడ్డకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందించి, తదుపరి వైద్య పరీక్షలు,చికిత్స నిమిత్తం కమ్మర్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.అత్యవసర సమయంలో సకాలంలో స్పందించి, వైద్యుల సూచనలతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఇంటివద్దనే సురక్షిత ప్రసవం చేసిన 108 సిబ్బంది సుంకరి విజయ్ కుమార్, పైలట్ రాజశేఖర్‌లను కుటుంబ సభ్యులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

చల్లూరు లో సోలార్ పవర్ ప్లాంట్‌లో

కేబుల్ వైర్ల చోరీ

గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

ఎస్ఐ ఆవుల తిరుపతి

వీణవంక నవంబర్ 1(జనం సాక్షి)

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన కలవేణి రాధిక భర్త రాజనర్సుకు చెందిన సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఈ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా కేబుల్ వైర్లు ఏర్పాటు చేస్తుండగా,గత కొద్ది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు రెండుసార్లు కేబుల్ వైర్లను కత్తిరించి దొంగిలించారు.గత నెల

తేదీ 30-10-2026 31-10-2026 తేదీలలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు సోలార్ ప్లాంట్ వద్దకు వచ్చి కేబుల్ వైర్లను కత్తిరించి దొంగిలించుకుపోయారు.చోరీకి గురైన కేబుల్ వైర్ల విలువ సుమారు 90,000/- రూపాయలు ఉంటుందని ఫిర్యాదుదారుడు కలవేణి గణేష్, వీణవంక పోలీసులకు ఫిర్యాదు

చేశారు.ఫిర్యాదు మేరకు వీణవంక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, గుర్తుతెలియని నిందితులను గుర్తించి పట్టుకునేందుకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.



పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో విజ్ఞానం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి



సిరికొండ, నవంబర్ 1 జనం సాక్షి:



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికితీయడంతో పాటు, విషయ పరిజ్ఞానం, ఆలోచనా శక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో పోటీ పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని నిజామాబాద్ సబ్ డివిజన్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు అమరగని మోహన్ అన్నారు.

కేంద్ర తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'దీన్ దయాళ్ స్పార్ష్ యోజన' రాష్ట్రస్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షను ఆదివారం సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరగని మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ పరీక్షల పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్‌పై పట్టు సాధించడం ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, భవిష్యత్తులో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడుతుందని వివరించారు.తపాలా శాఖ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దీన్ దయాళ్ స్పార్ష్ యోజన ద్వారా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న, పోస్టల్ ఫిలాటెలీ ఖాతా కలిగిన విద్యార్థులకు ఏటా ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన విజేతలకు ఉపకార వేతనాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో తపాలా శాఖపై అవగాహన పెంపొందించడంతో పాటు తపాలా బిళ్లల సేకరణ (ఫిలాటెలీ) పట్ల ఆసక్తిని పెంచడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యా, విజ్ఞాన రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పరీక్షకు హాజరైన విద్యార్థులకు తపాలా శాఖ తరఫున పరీక్షా సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, తపాలా శాఖ అధికారులు ప్రవీణ్, నవీన్, ప్రదీప్, సాయన్న, ఆశిష్, స్నేహిత్, లింగం, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



అఖండ హరినామ సంకీర్తనకు బయలుదేరిన సనాతన భజన మండలి సభ్యులు

సదాశివనగర్ నవంబర్ 1 (జనంసాక్షి)

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన సనాతన భజన మండలి సభ్యులు ఆదివారం తిరుపతికి బయలుదేరి వెళ్లారు. తిరుపతిలో ఈ నెల 3న నిర్వహించనున్న అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని భజనలు, హరినామ సంకీర్తన లతో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు. భగవన్నామ స్మరణ, భక్తిభావాన్ని చాటుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి భజన మండలి సభ్యులు కొప్పుల నర్సారెడ్డి, వడ్ల మురళి, జంగం గంగాధర్, లక్ష్మీకాంతం, అశోక్ రెడ్డి, రాందాస్, శ్రీహరి, దుర్గయ్య, కేఎస్ బాబయ్య, రాజిరెడ్డి, శేఖర్, విఠల్ రెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం.. బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్!

సదాశివనగర్ నవంబర్1(జనంసాక్షి)



అదిలాబాద్‌లో నిర్వహించనున్న రైతు గర్జన సభకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ఘన స్వాగతం లభించింది. కుప్రియాల్, పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు వద్ద ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. కేటీఆర్ రాకతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు జై బీఆర్ఎస్ నినాదాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.